క్లుప్తంగా

రేపు వారాంతపు సంత బంద్

మునుగోడు : మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించే వారాంతపు సంత ఈ గురువారం బంద్ చేస్తున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. సంత నిర్వహించే స్థలంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్న కారణంగా సంత బంద్ చేస్తున్నామని అన్నారు. మరుసటి గురువారం సంత యథావిధిగా కొనసాగుతుందని, వ్యాపారులు, మండల ప్రజలు గమనించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం


కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న గడ్డం అనూప్‌రెడ్డి

కనగల్ : మండల పరిధిలోని జి.యడవల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం


రోహిత్‌రెడ్డి తల్లిదండ్రులను పరామర్శిస్తున్న స్నేహితులు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని అంబటి వాగుకు చెందిన కంచర్ల రోహిత్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతడితోపాటు ఎస్సెస్సీ చదువుకున్న సాందీపని ఉన్నత పాఠశాలకు చెందిన స్నేహితులు మంగళవారం రోహిత్‌రెడ్డి తల్లిదండ్రులను పరామర్శించి రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్నెం వెంకటేష్, పులకరం లోకేష్, బత్తిని నాగరాజు, పెద్ది జగన్, పాడిచేటి శేఖర్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ తీగలతో ఇంటి నిర్మాణాలకు ఆటంకం


పిట్టంపల్లిలో ఇళ్ల ప్లాట్ల మీదుగా వెళ్తున్న విద్యుత్ తీగలు

చిట్యాల : మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో సర్వే నంబర్ 216లో ఇళ్లు, ప్లాట్ల మీదుగా 11 కేవీ విద్యుత్ తీగలు వెళుతున్నాయి. దీంతో నూతనంగా ఇళ్ల నిర్మాణాలకు ఆటంకంగా మారింది. ఇళ్లు, ప్లాట్ల మీదుగా వెళ్తున్న విద్యుత్ తీగలను మార్చాలని ఏడాది క్రితం విద్యుత్ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకున్నా పట్టించుకోవడం లేదని ప్లాట్ల యజమానులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకుని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఊట్కూరులో ఉద్రిక్తత

శాలిగౌరారం : మండలంలోని ఊట్కూరు గ్రామంలో సోమవారం జరిగిన దసరా వేడుకల్లో ఉద్రిక్త పరిస్థితులు నెకొన్నాయి. రుణాలు ఇప్పిస్తానని మోసగించిన స్థానిక సర్పంచ్ వేముల లింగయ్యను బాధితులు నిలదీశారు. విషయం తెలుసుకుని ఎస్‌ఐ సతీష్‌కుమార్ వారిని అడ్డుకుని సర్పంచ్‌ను ఇంటికి పంపించారు. దీంతో ఆగ్రహించిన బాధితులు పోలీసులను రెండు గంటల పాటు అడ్డుకున్నారు. ఫిర్యాదు ఇస్తే సర్పంచ్‌పై కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

కేతేపల్లి : ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని శాలిగౌరారం సీఐ రాఘవరావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేతేపల్లి మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన చెర్కుపల్లి, ఇనుపాముల, కేతేపల్లి, కొర్లపహాడ్, గుడివాడ గ్రామాల్లో మంగళవారం కేతేపల్లి పోలీసులు, ఐటీబీపీ జవాన్లు కవాతు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పాటించాల్సిన నియమావళిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికలు స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో జరిగేవిధంగా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి ఎస్‌ఐ శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఘాట్‌రోడ్డు పనులు

- మల్లన్నగుట్టపైకి రోడ్డు నిర్మాణానికి రూ.6.50కోట్లు కేటాయింపు
- ఇప్పటికే 200మీటర్ల మేర మట్టి పనులు పూర్తి
- నెల రోజుల్లో సీసీ రోడ్డు నిర్మిస్తామంటున్న అధికారులు


గుట్టపై భాగంలో బండరాళ్లను తొలగిస్తున్న కార్మికులు


గుట్ట పైకి నిర్మిస్తున్న ఘాట్‌రోడ్డు

కేతేపల్లి: ఇనుపాముల గ్రామంలో గల మల్లన్నగుట్టపైకి నిర్మిస్తున్న ఘాట్‌రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కాకతీయ గణపతి పాలనా కాలం 13వ శతాబ్దంలో కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో శ్రీపార్వతీ పచ్చల పరమేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించారు. హైదరాబాద్- విజయవాడ మార్గంలో 65నంబర్ జాతీయ రహదారి వెంట ఉన్న ఈ ప్రాచీన ఆలయాన్ని హైవే విస్తరణలో భాగంగా 2010 సంవత్సరంలో తొలగించారు. గ్రామస్తుల తీర్మానం మేరకు గ్రామ శివారులో హైవే వెంట ఉన్న మల్లన్నగుట్టపై ఆలయాన్ని పునర్నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించి రూ.5 కోట్లు కేటాయించింది. గుట్టపైకి కాలిబాట మాత్రమే ఉంది. వాహనాలు వెళ్లేందుకు దారి లేదు. దీంతో హైవే నుంచి గుట్టపైకి 300 మీటర్ల పొడవైన సీసీరోడ్డు(ఘాట్ రోడ్డు) నిర్మించేందుకు ప్రభుత్వం మరో రూ.1.50 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో రెండు నెలల నుంచి కాంట్రాక్టర్ పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఇందుకు భారీ యంత్రాలను వినియోగిస్తున్నారు. దాదాపు 200మీటర్ల మేర మట్టి పనులు ఇప్పటికే పూర్తి చేశారు. ఘాట్‌రోడ్డు నిర్మించే ప్రదేశంలో పలు చోట్ల పెద్ద బండరాళ్లు అడ్డురావడంతో కంప్రెషర్లను వినియోగించి కార్మికులు వాటిని పగులగొట్టి పనులను ప్రస్తుతం చేస్తున్నారు. ఘాట్‌రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత గుట్టపై ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ చైర్మన్ కానుగు యాదగిరి తెలిపారు.

బండరాళ్లను తొలగింపజేయిస్తున్నాం



ఘాటురోడ్డు మలుపుల వద్ద బండరాళ్లు అడ్డు రావడంతో పనుల్లో కొంత జాప్యం జరుగుతోంది. ఇరవై రోజుల నుంచి బండరాళ్లను తొలగించే పనులు కొనసాగిస్తున్నాం. రాళ్ల తొలగింపు ప్రక్రియ పూర్తయితే మరో నెల రోజుల్లోనే సీసీరోడ్డు నిర్మాణం పూర్తి చేస్తాము.
– సంతోష్, ఆర్‌అండ్‌బీ, ఏఈ, కేతేపల్లి

సీఎం కేసీఆర్‌తోనే అన్ని రంగాల్లో అభివృద్ధి


సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

మునుగోడు : సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ నెల 26న మునుగోడులో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి సీఎం కేసీఆర్ దాదాపు రూ. 2వేల కోట్లకుపైగా నిధులు మంజూరుచేశారన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి ప్రతి ఓటరు కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. ఆయన వెంట కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, రావిరాల కుమారస్వామి, ఐతగోని విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా మీకు రక్షణ కల్పించే బాధ్యత పోలీసులుగా తాము చూసుకుంటామని మిర్యాలగూడ డీఎస్పీ పి.వెంకటగిరి అన్నారు. సోమవారం వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో స్పెషల్ బెటాలిన్ ఫోర్స్‌తో కలిసి సమస్యాత్మక ప్రాంతాలుగా భావిస్తున్న రాంనగర్, సుందర్ నగర్, గాంధీనగర్, కలల్‌వాడ, పెద్దబజారు వంటి ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచి కోడ్ నిబంధనలు అమల్లోకి వచ్చాయని, ప్రతి ఒక్కరు నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు.

నగదు లావాదేవీలపై ఎన్నికల అధికారుల నజర్

చండూరు : ఎన్నికల సమయం సమీపిస్తుండంతో పోలీసులు, అధికారులు సోషల్ మీడియాతో పాటుగా బ్యాంకు లావాదేవీలపై నజర్ పెట్టారు. గూగుల్ పే, ఫోన్ పే ఇతర యూపీఐ యాప్‌ల లావాదేవీలపై నిఘా పెట్టారు. ఎన్నికల నియమావళి మేరకు నగదు రూ.50 వేలు దాటితే పక్కా లెక్క చెప్పాల్సిందే. బ్యాంకుల్లో లక్ష రూపాయల లావాదేవీలు జరిగితే అంతర్గతంగా అధికారులు తనిఖీ చేయడంతోపాటు ఆ వ్యక్తులపై నిఘా పెడుతున్నారు. ఐదు లక్షల నుంచి రూ.10 లక్షల దాటిన లావాదేవీలపై ఆదాయ శాఖ అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తున్నారు. ప్రధానంగా జీరో బ్యాలెన్స్ ఖాతాలపై నిఘా ముమ్మరం చేశారు. జీరో బ్యాలెన్స్ ఖాతాల్లో అనుమానాస్పద నగదు జమ, మార్పిడిపై ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్నారు. నగదు, మద్యం సరఫరాపై ఫిర్యాదు చేసేందుకు ఆర్‌ఓ కార్యాలయంలో 08681-246191 ఫోన్ నంబర్ ఏర్పాటు చేశారు. మండలవ్యాప్తంగా నగదు రూ.54,84,500 నగదు పట్టుబడగా, 90 లీటర్లకు పైగా మద్యం పట్టుబడింది. 60 మంది వరకు బైండోవర్ చేశారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక


నార్కట్‌పల్లి : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : మండలంలోని ఏపీ లింగోటం గ్రామానికి చెందిన వంగాల శంకర్, ఉగ్గపల్లి శ్రీను, లోకేష్‌తోపాటు మరికొందరు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గందమల్ల నర్సింహ, పనసం వెంకటయ్య, గందమల్ల వెంకన్న, బైరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

చిట్యాల : మండలంలోని వెంబాయి, వెలిమినేడు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పంగరెక్క జగదీష్, ఉయ్యాల సత్తయ్య, టేకుల మల్లారెడ్డి, రాజిరెడ్డి, ఏనుగు అనిల్‌రెడ్డి, పైళ్ళ రఘువీరారెడ్డితో పాటు మరికొందరు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, వెలిమినేడు గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్రూరి శ్రీశైలం పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో విజయదశమి వేడుకలు


నల్లగొండ : వాసవీ భవన్‌లో షమీ పూజలో పాల్గొన్న ఆర్యవైశ్యులు


నల్లగొండ : రామాలయం వద్ద భక్తుల సందడి


నల్లగొండ : రామాలయంలో షమీ పూజలు నిర్వహిస్తున్న భక్తులు


మునుగోడు : కిష్టాపురంలో ..


చిట్యాల : జమ్మి చెట్టు వద్ద యువకుల కోలాహలం


శాలిగౌరారం : జమ్మిచెట్టువద్ద పూజలు నిర్వహిస్తున్న ప్రజలు

రామగిరి(నల్లగొండ): విజయదశమి వేడుకలను నల్లగొండ పట్టణంలో సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. జమ్మి ఆకును పంచుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కనగల్ : మండల వ్యాప్తంగా దసరా ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చిట్యాల : దసరా పండగను సోమవారం చిట్యాల పట్టణ ప్రజలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కోట మైసమ్మ వద్ద, జమ్మి చెట్టు వద్ద పట్టణ ప్రజలు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్‌లతో కలిసి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : విజయదశమి పర్వదినాన్ని నార్కట్‌పల్లి మండల ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టి మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలో సోమవారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఎస్‌ఐ సతీష్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

కట్టంగూర్ : మండల ప్రజలు సోమవారం విజయదశమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కట్టంగూర్‌లోని పద్మశాలి కాలనీ సమీపంలో ఉన్న ముత్యాలమ్మ ఆలయం వద్ద నిర్వహించిన శమీ పూజలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, సుంకరబోయిన నర్సింహ, రెడ్డిపల్లి సాగర్, కొండ లింగస్వామి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు సోమవారం విజయ దశమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇనుపాముల శివాలయ కమిటీ చైర్మన్ కానుగు యాదగిరి, సర్పంచులు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, కోట వెంకటేశ్వరావు, కొండ సరిత సైదులు, గోలి మంజులవేణుమాధవరెడ్డి, జటంగి ముత్తమ్మ, బచ్చు జానకిరాములు, కట్ట శ్రవణ్, ఎడ్ల పార్వతమ్మ, కర్ర ప్రభాకర్‌రెడ్డి, చల్ల పూలమ్మ, కట్ట శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు : మండల వ్యాప్తంగా సోమవారం దసరా పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మర్రిగూడ : మండల వ్యాప్తంగా దసరా వేడుకలను సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.


నార్కట్‌పల్లి : తన తల్లి దీవెనలు తీసుకుంటున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


కనగల్ : పగిడిమర్రిలో జమ్మిచెట్టు వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు


కేతేపల్లి : కొత్తపేటలో జమ్మి చెట్టు వద్దకు వెళ్తున్న గ్రామస్తులు


కట్టంగూర్ : జమ్మిచెట్టు వద్ద పూజలు చేస్తున్న గ్రామ పెద్దలు

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి


నల్లగొండ : కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న గుమ్ముల మోహన్‌రెడ్డి


చిట్యాల : పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు దుబ్బ రూప, మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్ దంపతులు మంగళవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్‌గా గెలిచిన దుబ్బ అశోక్ సుందర్ 2016లో బీఆర్ఎస్‌లో చేరి తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుమ్ముల మోహన్‌రెడ్డి సమక్షంలో ..

నల్లగొండ : నల్లగొండ మండలంలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన 20 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నల్లగొండలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి గుమ్ముల మోహన్‌రెడ్డి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగుపల్లిలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చేవిధంగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి వెంకట్‌రెడ్డి, నాయకులు చల్ల పద్మారెడ్డి, ఎలక సైదిరెడ్డి, విజయ్, రమేష్, గోపి, శేఖర్, వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వేముల వీరేశం సమక్షంలో ..

చిట్యాల : మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన పలువురు వార్డు సభ్యులు, నాయకులు చిట్యాల మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అంతటి వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు బూరుగు శేఖర్, రూపని మహేష్, రూపని యాదమ్మ ఇద్దయ్య, మాజీ వార్డు సభ్యుడు రూపని పెంటయ్య, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బూరుగు సత్తయ్య, నాయకులు బూరుగు శివ, అంతటి శ్రీనివాస్, మల్లేష్, శ్రీహరి, రాజేష్, కిరణ్, లింగస్వామిలతోపాటు మరికొందరు ఉన్నారు.

వైభవంగా దుర్గామాత శోభాయాత్ర


నల్లగొండ : బొట్టుగూడలో దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


నల్లగొండ : ఆర్టీసీ కాలనీలో అమ్మవారి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


కట్టంగూర్ : మునుకుంట్లలో శోభాయాత్రలో కోలాటం వేస్తున్న మహిళలు


నల్లగొండ : అయ్యప్పస్వామి ఆలయంలో భజనలు చేస్తున్న భక్తులు

నల్లగొండ : దుర్గామాత శోభాయాత్రను మంగళవారం పట్టణంలోని రెండో వార్డు పానగల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ బుర్రి రజిత యాదయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని మునుకుంట్ల గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత శోభాయాత్రను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాత విగ్రహాన్ని భక్తులు డప్పుచప్పుళ్లు, భజనలు, కోలాటాల మధ్య వీధుల వెంట ఊరేగించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, మహిళలు చిన్నారులు ఉన్నారు.

నల్లగొండ : దుర్గామాత శోభాయాత్రలో ట్రాక్టర్ నడుపుతున్న గుమ్ముల మోహన్‌రెడ్డి →




నల్లగొండ : ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో..


నల్లగొండ : శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న వాల్మికీ నగర్ మహిళలు